## బొగ్గు గనులు మూసేసిన ప్రాంతాల్లో అక్కడి ప్రజల జీవనోపాధికి ఏం చర్యలు చేపడుతున్నారు



- జస్ట్ ట్రాన్సిషన్ పనితీరును మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలేంటి
- పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వివరాలు తెలపండి
- జాతీయ ఆహార భద్రతా చట్టం అమలు తీరు, రేషన్ కార్డుల జారీ పురోగతి చెప్పండి
- లోక్ సభలో మూడు ప్రశ్నలు అడిగిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
  - లిఖితపూర్వక సమాధానాలిచ్చిన కేంద్ర మంత్రులు

2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 31 | జులై | 2025 ◆ పేజీలు : 7



### కోటి మంది మహిళలను...
# కోటీశ్వరులు చేయడమే లక్ష్యం



- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- మహిళల పేరిట సంక్షేమ పథకాలు అమలు
- నేలకొండపల్లి డిగ్రీ కళాశాలలో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటి, మార్కెట్ యార్డులో మండల లబ్దిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేసిన మంత్రి పొంగులేటి

**పాలేరు ఆర్సీ జూలై 30 ప్రజా జ్యోతి:** కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని, మహిళల పేరిట సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు లతో కలిసి బుధవారం నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్ని మొక్కలు నాటారు. అనంతరం నేలకొండపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన

మిగతా 2 లో...



## పట్టుదలకు కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువులో రాణించాను
- సమర్ధవంతంగా విధుల నిర్వహణకు క్షేత్రస్థాయి అనుభవం దోహదపడుతుంది
- 2024 ఐఏఎస్ బ్యాచ్ లో 11వ ర్యాంక్ సాధించిన సాయిశివాని అభినందించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక మనలో ఉన్న పట్టుదలకు, కృషితోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.2024 ఐఏఎస్ బ్యాచ్ లో 11వ ర్యాంక్ సాధించిన తెలంగాణ, వరంగల్ కు చెందిన ఇ.రాజు,రజిత దంపతుల కుమార్తె ఇ.సాయి శివాని తల్లిదండ్రులతో కలిసి బుధవారం ఖమ్మం కలెక్టరేట్ ,కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్, సాయి శివాని,ఆమె తల్లిదండ్రులకు శాలువా కప్పి కలెక్టర్ సన్మానించి అభినందనలు తెలిపారు.ఐఏఎస్ బాధ్యతలు, ట్రైనింగ్, పరిపాలన విధులు ఏ విధంగా

మిగతా 2 లో...



## స్థానిక సంస్థల ఎన్నికల సమర శంఖారావం పూరించిన మల్లు నందిని విక్రమార్క

- ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు సిద్ధంగా ఉండాలి
- పదేళ్ల దొరల పాలనకు... 18 నెలల కాంగ్రెస్ ప్రజాపాలనకు జరుగుతున్న పోరు ఇది
- స్థానిక ఎన్నికల్లో బోనకల్ చరిత్రను తిర గరాయాలి
- అంతా కలిసికట్టుగా పనిచేసి మెజార్టీ స్థానాల్లో విజయం సాధించాలి
- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క

3 లో...

## ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రభుత్వ వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలి
- ఆధార్ బేస్ హాజరులో ప్రభుత్వ వైద్యులు నమోదు అవ్వాలి
- అందుబాటులో ఉన్న ప్రతి మెషినరీ సద్వినియోగం చేసుకోవాలి
- తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో సమీక్ష చేపట్టిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో

మిగతా 2 లో...



## ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కల్పించాలి



(మొదటి పేజీ తరువాయి...)
తెలంగాణ వైద్య విధాన పరిషత్ వైద్యులతో ఆసుపత్రుల పనితీరు, ప్రజలకు అందిస్తున్న సేవలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ,జిల్లాలోని వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు.జిల్లాలో 4 ఏరియా ఆసుపత్రులు, 3 సామాజిక ఆరోగ్య కేంద్రాలు వైద్య విధాన పరిషత్ ద్వారా నిర్వహింప బ బడుతున్నాయన్నారు.సత్తుపల్లి, మధిర, కల్లూరు ఏరియా ఆసుపత్రుల నూతన భవనాల నిర్మాణం పూర్తయి, ప్రారంభానికి సిద్ధం అయ్యాయన్నారు.ప్రారంభానికి ముందే త్రాగునీరు,పవర్ సప్లయి, టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఉండేట్లు, చిన్న చిన్న పనులు మిగులు ఉంటే యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. త్రాగునీటికి మిషన్ భగీరథ ద్వారా ఏర్పాట్లు చేయాలన్నారు.వైద్యుల హాజరు సక్రమంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో వైద్యులందరూ ఆధార్ ఆధారిత హాజరు యాప్ లో నమోదు అవ్వాలని అన్నారు. అనుమతి,సమాచారం లేని గైర్హాజరు అవరాదని, క్షేత్ర స్థాయిలో వెళ్ళవలసి వస్తే, హాజరు నమోదు పిదప వెళ్లాలని అన్నారు. ప్రతిరోజూ హాజరు నివేదిక సమర్పించాలని కలెక్టర్ అన్నారు.అందుబాటులో ఉన్న పరికరాల ఆడిట్ చేయాలని, మరమ్మత్తులో ఉన్న పరికరాల వివరాలు దృష్టికి తేవాలని, ప్రతి పరికరం పనిచేసే విధంగా మరమ్మతులు పూర్తిచేసుకుని, సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అవసరమైన మందులు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఏవైనా మందులు అందు బాటులో లేక,సరఫరా లేకుండా ఉన్నట్లయితే, స్థానికంగా కొను గోలుకు చర్యలు తీసుకోవాలని, బయటి మందులు రోగులకు రాయకూడదని అన్నారు.పరీక్షలు టి హబ్ కు పంపేవి కాకుండా, ఆసుపత్రుల్లో కిట్లు ఉన్నవి అక్కడే చేయాలని కలెక్టర్ తెలిపారు. టెస్టింగ్ పరికరాలు కావాల్సినవి అందు బాటులోకి తెస్తామన్నారు.మేజర్ ఆపరేషన్లు చేపట్టాలన్నారు.బ్లడ్ బ్యాంక్, డయాలసిస్ యూనిట్, మార్చురీ ల ఏర్పాటుకు అవసరమైన చోట ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వ వైద్యులు సేవాదృక్పథంతో పని చేయాలని, తమ వైఖరి మార్చుకోవాలని కలెక్టర్ అన్నారు.ఒక్కొక్కటిగా గ్యాప్ లన్ని పూరిస్తామన్నారు. ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని మంచి ఫలితాలు ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్, ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలకు కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం

(మొదటి పేజీ తరువాయి...)
ఉంటాయో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆమెకు వివరించారు.క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకున్నప్పుడే ప్రభుత్వ అధికారి, తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించగలరని అన్నారు.అధికారులు ప్రజలకు సేవలు అందించడానికి ఎంతో అవకాశమున్నదని, నేనేం చేస్తున్నాను, సమాజం నా నుండి ఏం ఆశిస్తున్నది, నా పరిధిలో ఏం చేయగలను అన్నది ఆలోచించాలన్నారు.ప్రజలు ప్రశ్నిస్తున్నారని, ప్రజలకు జవాబుదారీగా ఉన్నప్పుడే విధుల నిర్వహణ చేయగలమని, వృత్తికి న్యాయం చేయగలమని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో నమ్మకాన్ని ఎప్పుడు కోల్పోవద్దని ఆయన సూచించారు. మనం చేసే పనిలో అనేక ఇబ్బందులు, కష్టాలు వస్తాయని వాటిని తట్టుకుని మళ్ళీ నిలబడాలి అని అన్నారు. సమాజంలో మనకు అనేక మంది స్ఫూర్తిని ఇచ్చేవారు ఉన్నారని, మనల్ని కష్టపడి చదువించిన తల్లిదండ్రులు మనకు స్ఫూర్తిగా ఉంటారని అన్నారు.చిన్నతనంలో తాను సాధారణ విద్యార్థి మాత్రమేనని, జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని ఐఏఎస్ ఫస్ట్ ర్యాంక్ పాస్ అయ్యానని అన్నారు.మనకు ఉన్న సామర్థ్యంతో పాటు సరైన సమయంలో కష్టపడి పని చేయడం చాలా అవసరమని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.

## కోటి మంది మహిళలను...
# కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)
నూతన రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదల కష్టాలు చూసిన ప్రభుత్వం వారికి భరోసా కల్పించే విధంగా పాలన కొనసాగిస్తున్నదని అన్నారు. ప్రతి రోజు పేదల ముఖంలో చిరునవ్వు ఉండేలా తెలంగాణ రాష్ట్రంలో పాలన సాగుతోందని అన్నారు. ప్రతి ఇంటికి మహిళలు మహాలక్ష్మి లుగా ఎన్ని కష్టాలు వచ్చినా ఇండ్లను ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్తారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరిట ప్రభుత్వం అమలు చేస్తున్నదని అన్నారు. గతంలో దివంగత నేత వైఎస్సార్ హయాంలో లక్ష మంది మహిళలను లక్షాధికారులు చేస్తామనీ మాట ఉండేదని, ప్రస్తుతం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పోయిన ఆర్థిక సంవత్సరంలో సున్నా వడ్డీతో 25 వేల కోట్ల రూపాయలు 65 లక్షల మంది మహిళ సంఘాల మహిళలకు అందించామని అన్నారు. గడిచిన 4 నెలల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం సున్నా వడ్డీ క్రింద 855 కోట్లు మహిళా సంఘాలకు విడుదల చేశామని అన్నారు. ప్రతి నియోజక వర్గంలో మహిళ శక్తి సంబరాలు నిర్వహిస్తూ సున్నా వడ్డీ సొమ్ము చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల్లో చేరే వయస్సును కనీస వయస్సు 15 సంవత్సరాలు గరిష్ట వయస్సు 65 సంవత్సరాలకు సవరించామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు, పెట్రోల్ బంక్, రైస్ మిల్ వంటి వ్యాపారాలలో అవకాశం కల్పిస్తున్నామని, రైతులు పండించే ధాన్యం కొనుగోలు బాధ్యతలు కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యత కూడా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అప్పగించా మని మంత్రి తెలిపారు. గత పాలకులు పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మంత్రి విమర్శించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి రేషన్ కార్డు జారీ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఉగాది నుంచి రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, మూడు నెలలకు సంబంధించిన రేషన్ ఒకేసారి పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులు 10 ఏళ్ళలో రైతులకు 17 వేల కోట్ల రుణ మాఫీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన పేదలందరికీ దశలవారీగా తప్పనిసరిగా అందించే బాధ్యత తనపై ఉందని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని, మన ఖమ్మం జిల్లాలో 19 వేల 690, పాలేరు నియోజకవర్గంలో 4 వేల 225 నూతనంగా పేదల కుటుంబాలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. అదే విధంగా ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డులలో 62 వేల కొత్త సభ్యులను నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పేదవాడికి నెలకు 6 కిలోల సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుతో బియ్యం మాత్రమే కాకుండా ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ కార్యక్రమాలు కూడా అమలు అవుతాయని అన్నారు. రేషన్ కార్డులు పంపిణీ నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని, అర్హులు ఎవరైనా ఉంటే తహసిల్దార్ కార్యాలయం లేదా మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి మంజూరు చేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రతి పథకాన్ని మహిళల పేరిట అమలు చేస్తుందని, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం మహిళలకు అందించడం ద్వారా పేద కుటుంబాలు బాగు పడుతున్నాయని అన్నారు. కొత్త రేషన్ కార్డు వచ్చిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ జరుగుతుందని అన్నారు.అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమాంతరంగా పాలేరు నియోజకవర్గంలో అమలవుతున్నాయని అన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలకు ట్రస్టు ద్వారా మంత్రి సైకిళ్లను పంపిణీ చేశారని తెలిపారు. నూతన రేషన్ కార్డు లబ్ధిదారులు పేద కుటుంబాలకు నూతనంగా రేషన్ కార్డులు అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.
అనంతరం మంత్రివర్యులు నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చెరువు మాదారం గ్రామంలో 88.5 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, బోదులబండ గ్రామంలో 15 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, మండ్రాజుపల్లి గ్రామంలో మండ్రాజుపల్లి నుండి కోరట్లగూడెం వరకు 2 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎర్రయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటి చైర్మన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.పరంజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గనులు మూసేసిన ప్రాంతాల్లో అక్కడి ప్రజల జీవనోపాధికి ఏం చర్యలు చేపడుతున్నారు

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక బొగ్గు గనులు మూసేసిన ప్రాంతాల్లో అక్కడ నివసిస్తున్న ప్రజల జీవనోపాధికి ఏం చర్యలు చేపడుతున్నారు. అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం మూడు ప్రశ్నలు అడిగారు. బొగ్గు గనులకు సంబంధించి జస్ట్ ట్రాన్సిషన్ పనితీరును మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలు, మరో రెండు ప్రశ్నల్లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వివరాలు, జాతీయ ఆహార భద్రతా చట్టం అమలు తీరు, రేషన్ కార్డుల జారీ వివరాలు కోరారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి జి. కిషన్ రెడ్డి, విద్యుత్, కొత్త పునరుత్పాదక ఇంధనం శాఖల సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్, కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభణియా లు లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారు.ఈ ఏడాది జనవరి 31న జారీ చేసిన మైనింగ్ ప్లాన్ మరియు గనుల మూసివేత మార్గదర్శకాల ప్రకారం ప్రభావిత కుటుంబాల కోసం పునరావాసం చర్యలు చేపడుతున్నామని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కార్మికులు,సంఘాలు,పర్యావరణం పై ప్రతికూల ప్రభావాలు తగ్గించే ట్రాన్సిషన్ విధానాన్ని సమర్థంగా నిర్వహిస్తున్నామన్నారు.నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, వృత్తి శిక్షణల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ముందు కెళ్తున్నట్లు చెప్పారు. గనుల పర్యాటక ప్రదేశాల వృద్ధి, సౌర ప్రాజెక్టుల స్థాపన, ఖాళీ గనుల్లో చేపల పెంపకం, కోల్ నీర్ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు.పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వివరాలను కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్ తెలుపుతూ పునరుత్పాదక ఇంధన అమలు సంస్థలు ( ఆర్ఈ ఐఏఎస్ ) జారీ చేసిన టెండర్లకు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ( ఎస్ఈసీఐ ), ఎన్టిపిసి తదితర సంస్థలతో కలుపుకుని..ఈ ఏడాది జూన్ 30వ తేదీ నాటికి 43,922 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం కలిగి ఉన్నట్లు చెప్పారు. విద్యుత్ అమ్మకపు ఒప్పందా ( పిఎస్ఏఎస్ )లను కేంద్రం వేగవంతం చేసిందని,సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు వెడ్డింగ్ మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.జాతీయ ఆహార భద్రత చట్టం అమలు తీరుపై కేంద్ర సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభ ణియా లిఖితపూర్వక సమాధానం ఇస్తూ..గ్రామీణ ప్రాంతాల్లో 75 శాతం, పట్టణ ప్రాంతాల్లో 50 శాతం వరకు జనాభా ఆహార అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 81.35 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నట్లు పేర్కొన్నారు. అత్యంత పేదల కుటుంబాలకు నెలకు 35 కిలోల ఆహార సరుకులు సరఫరా చేస్తున్నామని,డిజిటలైజేషన్,ఆధార్ సీడింగ్,నకిలీల గుర్తింపు,లబ్ధిదారుల మరణాలు, వలసల కారణంగా 5.87 కోట్ల రేషన్ కార్డులను తొలగించినట్లు వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సమర శంఖారావం పూరించిన మల్లు నందిని విక్రమార్క



**బోనకల్,జులై 30,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని జానకిపురం గ్రామంలో ఆళ్ళ ప్రసాద్ నివాసం వద్ద స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆమె స్థానిక సంస్థల ఎన్నికల సమర శంఖారావం పూరించారు.మండలంలో పాత కొత్త తేడా లేకుండా అంతా కలిసికట్టుగా పనిచేసి మెజారిటీ స్థానాలు కైవసం చేసుకునేలా ఇప్పటినుంచి కార్యచరణ రూపొందించాల న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వమని ఇది మహిళా ప్రభుత్వమని మహిళల కలలను నిజం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వమని అన్నారు. భట్టి విక్రమార్కకి మధిర నియోజకవర్గంలో బోనకల్ మండలం నుంచి ప్రజలు మంచి మెజారిటీతో గెలిపించారని గుర్తు చేశారు,మండలంలో అన్ని గ్రామపంచాయతీలను ఏకగ్రీవం చేసే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైన ఉందని అన్నారు,18 నెలలుగా బోనకల్ మండలా 300 కోట్లు అభివృద్ధి నిధులు మండలానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీసుకొచ్చారని తెలిపారు.ఈ అభివృద్ధి అంతా గ్రామాల్లో ప్రజలకు కార్యకర్తలే తెలియజేయాలన్నారు,ఇవే కాకుండా అనేక గ్రామాలకు సిసి రోడ్లు,ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ లాంటి వాటిని ఎన్నో పథకాలు కాంగ్రెస్ ఇప్పటికే అమలు చేస్తుందన్నారు,త్వరలో నూతన పెన్షన్లు మంజూరు చేయబోతున్నామని తెలిపారు,బీఆర్ఎస్ ప్రభుత్వము 10 సంవత్సరాలలో 7 లక్షల కోట్లు అప్పు చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా పాలనలో భట్టి విక్రమార్క ఒడిగ దుగులను ఎదుర్కొంటూ ఆర్థిక మంత్రిగా విజయం సాధిస్తున్నారని అన్నారు,ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్క రాష్ట్ర అప్పులను తీర్చుకుంటూ, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తు వస్తున్నారని తెలిపారు,భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ మంత్రిగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఒకటవ తారీఖునే జీతాలను చెల్లిస్తున్నారన్నారు, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణము,రేషన్ బియ్యం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. భట్టి విక్రమార్క అమెరికాలో స్కూల్స్ కంటే అన్ని విధాల మెరుగైన సౌకర్యాలతో ఇంటర్నేషనల్ స్కూల్స్ మన నియోజకవర్గంలో నిర్మిస్తున్నారని తెలిపారు. నూటికి నూరు శాతం మండలంలో సర్పంచులను గెలిపించుకునే బాధ్యత మన అందరిపైనా ఉన్నదని అందుకు అహర్నిశలు కృషి చేయాలి అన్నారు.మండల కమిటీ సహకారంతో అన్ని గ్రామ పంచాయతీలను ఎగగ్రీవం చేసుకునే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు పైనే ఉందనీ అన్నారు,ఇతర పార్టీల నుండి వచ్చిన వారిని కూడా కలుపుకుంటూ పోవాలని,అందరూ కలిసికట్టుగా పనిచేసి విజయం సాధించాలని అందరూ మనవారే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్,వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,సెక్రటరీ చిర్రా ఆదిలక్ష్మి ,డీసీసీ కార్యదర్శి బంధం నాగేశ్వరావు,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,మాజీ జడ్పీటీసీ మోదుగు సుధీర్ బాబు, డిపి నాయక్,బద్రు నాయక్, జనప్రియ కుమార్,మండల అధ్యక్షురాలు అమరేసి ప్రమీల, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చేబ్రోలు రమా, మండల కాంగ్రెస్ నాయకులు భాగం నాగేశ్వరరావు,క్లస్టర్ ఇంచార్జీలు,ఆత్మ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఉన్నారు.

## జె.ఎస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు పంపిణీ.

- ప్రభుత్వ పాఠశాలకు ఆర్.ఓ ప్లాంట్ వితరణ.
- ట్రస్ట్ అధినేత జాస్తి శ్రీనివాసరావు.




**సత్తుపల్లి ఆర్ సి. జూలై30(ప్రజా జ్యోతి):** పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో జె.ఎస్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సిబ్బందికి, వృద్ధ మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత జాస్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో మున్సిపాలిటీ కార్మికుల సేవలు వెలకట్టలేనిదని కొనియాడారు.ఏటేటా తన పుట్టినరోజున సేవా కార్యక్రమాలు చేయడం వలన ఎంతో ఆత్మ సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం ఖాన్ ఖాన్ పేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మధ్య తన జన్మదిన వేడుకలు జరుపుకొని, విద్యార్థులతో కలిసి సహపంక్తి బోజన కార్యక్రమాన్ని నిర్వహించారు.జి ఎస్ ఆర్ ట్రస్ట్ తరపున పాఠశాలకు 20వేల రూపాయల విలువగల ఆర్ఓఆర్ మినరల్ వాటర్ ఫిల్టర్ ను అందజేశారు.కల్లూరు మండలంలో డ్రాప్ అవుట్ పాఠశాలలకు జె ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా విద్యార్థులకు పుస్తకాలు,పెన్నులు, బ్యాగులు తన వంతు సహాయం చేస్తానన్నారు. ట్రస్ట్ అందిస్తున్న సేవలకు మున్సిపాలిటీ కార్మికులు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరావు, టిడిపి సీనియర్ నాయకులు కాకర్ల రంగారావు,మాజీ ఎంపీటీసీ పోట్రు శ్రీనివాసరావు,మాజీ వార్డు నెంబర్ ఖమ్మంపాటి రమేష్,కార్మికులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండ్ల వెంకటేశ్వర్లును పరామర్శించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని..



**తల్లాడ, జులై 30 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మాజీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లును సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం పరామర్శించారు. ఆయన కుమారుడు గుండ్ల రాకేష్ గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ విషయం తెలుసుకున్న తమ్మినేని ఆయన కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. తొలుత రాకేష్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్ రావు, పెరిక నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## అన్నారుగూడెంలో శ్రీమంతాలు, అన్నప్రాసన వేడుకలు..



**తల్లాడ, జులై 30 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ మండలం అన్నారుగూడెం 6, సెంటర్లో ముగ్గురు గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు అన్నప్రాసన కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ సత్యవతి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు అంగన్వాడీ కేంద్రంలో ఒక పూట సంపూర్ణ భోజనం మన పెరటిలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆకుకూరల పెంపకం మునగాకు ప్రాముఖ్యత ఐరన్ కు సంబంధించిన ఆహారపు పదార్థాలు ప్రాముఖ్యత కాన్పుకు ఐదు శుభ్రతల గురించి ప్రతి గర్భిణీ స్త్రీ ప్రతినెల బరువులు తీయించుకోవడం బరువులు పెరిగేలా చూసుకోవాలి సీజనల్ వ్యాధుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లల తల్లులు అంగన్వాడీ టీచర్స్, ఆయాలు పాల్గొన్నారు.

## సంతాన సాఫల్య కేంద్రాల రిజిస్ట్రేషన్



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక సంతాన సాఫల్య కేంద్రాల రిజిస్ట్రేషన్ తెలంగాణ రాష్ట్ర కమీషనర్, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ద్వారా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నవి.రాష్ట్ర అధికారులు పకడ్బందీ పర్యవేక్షణలు చేస్తున్నారు. వారితో పాటు మా ప్రోగ్రాం అధికారులు తనిఖీల్లో పాల్గొంటు న్నాము. సంతాన సాఫల్య కేంద్రాలు అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ రెగ్యులేషన్) యాక్ట్,2021,సరోగసీ (రెగ్యులేషన్ చట్టం,2021, ప్రకారం చట్ట నియమాలు, నిబంధనలు పాటించాలి.సంతాన సాఫల్య కేంద్రాలు ఏ ఆర్ టి క్లినిక్‌లు,సరోగసీ సెంటర్లు సంతానం కోసం వచ్చిన దంపతుల కొన్ని సమయాలలో ఒంటరి మహిళల,ఎల్.బి.టి.క్యూ (లెస్బియన్లు, గే, బై సెక్సువల్,ట్రాన్స్ జెండర్ ల )ఆరోగ్యం, నైతిక విషయాలను గుప్తంగా ఉంచాలి.చట్టాన్ని పూర్తిగా గౌరవిస్తూ దంపతుల వివరాలను పూర్తిగా కాన్ఫిడెన్షియల్ గా ఉంచాలి.ఆరోగ్య విషయాలు,రక్షణ,వైద్యపర వివరాలను దుర్వినియోగం చేసినట్లయితే చట్టాన్ని పర్యవేక్షించే జాతీయ,రాష్ట్ర స్థాయి బోర్డులు,రిజిస్ట్రీలు కఠిన చర్యలు తీసుకుంటాయి.సంతాన సాఫల్య కేంద్రా లకు వెళ్లే ముందు అక్కడ వున్న డాక్టర్ల నైపుణ్యం,విజయాల శాతం కూడా పరిగననలోకి తీసుకోవాలి. దంపతులు అలా వెళ్లే ముందు ఇందుకు గాను వున్న చట్టాలు, రూల్స్, నిబంధనలు కూడా తెలుసుకొని వెళ్లాలి. చట్టానికి వ్యతిరేకంగా కానీ,నియమ,నిబంధనలకు వ్యతిరేకంగా విధానాలు అక్కడ ఉన్నట్లయితే ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాము. జిల్లాలో రిజిస్టర్డ్ ఏ ఆర్ టి సెంటర్లు(7),సరోగసి సంతాన సాఫల్య కేంద్రాలు (2) పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాలు ప్రతినెల రాష్ట్రానికి, జిల్లా కార్యాలయానికి రిపోర్ట్లను పంపిస్తున్నారు. వాటిని కూడా పరిశీలిస్తున్నాము. అలాగే రాష్ట్ర ,జిల్లా అధికారులు అకస్మిక తనిఖీలు చేస్తున్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు... కమల్ పాషా



**సత్తుపల్లి జూలై30(ప్రజా జ్యోతి):** పట్టణంలోని 22 వార్డు లో ఇటీవల మంజూరు అయిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాన్ని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కమల్ పాషా బుధవారం ఇంటి నిర్మాణాన్ని పరిశీలించారు. లబ్ధిదారులు నిడికొండ ఉష ఇంటి నిర్మాణం స్లాప్ వరకు రావడంతో పరిశీలించారు. ఇప్పటికీ ఎంత బిల్లు వచ్చిందని ఆమెను స్వయంగా అడగడంతో రూ..2 లక్షల రూపాయలు బిల్లు వచ్చిందని తెలియజేసింది. పట్టణంలో మొదటి స్లాప్ లెవెల్ వరకు వచ్చిన ఫస్ట్ ఇల్లు అని, కాంగ్రెస్ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమల్ పాషా మాట్లాడుతూ బిల్లులు పడటం లేదని కొందరు ఏదో సోషల్ మీడియాలో పెట్టి పబ్బం గడుపుతున్నారని ప్రత్యక్షంగా వచ్చి ఇంటిని పరిశీలించవచ్చు అని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే నిరుపేదల అభివృద్ధి కోరుకునే పార్టీ అని తెలియజేశారు.రూ.. రెండు లక్షల రూపాయలు పడటంతో లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు అభినందనలు తెలియజేశారు.ఆయన వెంట డి.యన్.చారి లబ్ధిదారులు ఉన్నారు.

## ప్రమాదకరంగా మారిన జల్లేపల్లి ఆర్ అండ్ బి రోడ్డు

- రోడ్డుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల్ని తక్షణం తొలగించాలంటున్న వాహనదారులు



**తిరుమలాయపాలెం, జూలై 30, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు స్టేజి ( వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి) నుండి జల్లేపల్లి, హైదర్ సాయిపేట వరకు గల సింగిల్ ఆర్ అండ్ బి రోడ్డు పై వాహనాలు తిరుగుట మహా ప్రమాదకరంగా మారినాయి. రోడ్డుకు ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి రోడ్డును సగానికిపైగా కమ్మేసినాయి ఈ క్రమంలో నిత్యం వందల వాహనాలు తిరిగే ఈ రోడ్డుపై ఎదురెదురుగా వస్తున్నరెండు పెద్దవాహనాలను తప్పించే క్రమంలో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రామాల అభివృద్ధి జరుగుతున్న క్రమంలో ఇందిరమ్మ ఇడ్లు, గ్రామాలలో అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీలు మంజూరై నిర్మిస్తున్న క్రమంలో సిమెంటు, కంకర, ఇసుక, ఐరన్ తదితర మెటీరియల్ ముమ్మరంగా రవాణా చేస్తున్న తరుణంలో రెండు భారీ, ట్రాన్స్పోర్ట్ వాహనాలు, టిప్పర్ లారీలు, ఇసుక ట్రాక్టర్లు ఎదురెదురుగా వచ్చి తొలుగుట చాలా కష్టతరంగా మారినది. అలాగే రాత్రి పూట పెద్ద వాహనం ఎదురుగా వస్తున్న క్రమంలో లైటింగ్ కాంతిలో ద్విచక్ర వాహన దారులు వాహనాన్ని సైడు తప్పించుట మహా ప్రమాదంగా మారి అనేక ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆర్ అండ్ బి అధికారులు తక్షణం పాతర్లపాడు స్టేజి నుండి హైదర్ సాయి పేట వరకు ఆర్ అండ్ బి రోడ్డు ఇరు వైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి, రోడ్డును క్లియర్ చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని వాహనదారులు, పాదచారులు, ప్రజలు కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన హోంగార్డు కు 15 లక్షల భీమా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక గత ఏడాది నవంబర్ లో విధులకు వెళ్తున్న ఖమ్మం యూనిట్ కు చెందిన హోంగార్డు బాణాల రామచారి కి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రముగా గాయపడి తన కాలు కోల్పోయాడు. ఈ నేపథ్యంలో యాక్సిస్ బ్యాంక్ సాలరీ అకౌంట్ తో వచ్చే ప్రయోజనాలు మరియు ప్రమాద బీమా సొమ్ము రూ. 15 లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా హోంగార్డు కు అందజేశారు.కాలు కోల్పోయి ఇంటి వద్దనే ఉంటున్న హోంగార్డు కుపోలీస్ కమిషనర్ సూచనలతో వైరా ఎస్ఐ రామారావు చొరవ తీసుకుని విజయవాడ కు చెందిన స్వచ్చంద సేవకుడు, రిటైర్డ్ విద్యుత్ శాఖ ఉద్యోగి శ్రీనివాసరావు గారి ఆర్థిక సహాయంతో ఇటీవల అదునాతన కృత్రిమ కాలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించారు.ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, హోమ్ గార్డ్ ఆర్ఐ సురేష్,వైరా ఎస్సై రామారావు,హోంగార్డ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బంక శ్రీను,సీసీ.వెంకటేశ్వర్లు, డి రవిబాబు,సిహెచ్ నాగరాజు, డి రమేష్,రహీమ్,జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలి..

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం..




**తల్లాడ, జులై 30 (ప్రజాజ్యోతి న్యూస్):** కేంద్రంలోని బిజెపి పాసిస్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. సత్తుపల్లి డివిజన్ కమిటీ ప్లీనరీ జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండు అధ్యక్షతన తల్లాడ జివిన్నార్ గార్డెన్లో నిర్వహించారు. తమ్మినేని మాట్లాడుతూ బిజెపిని అధికారానికి దూరం చేసేందుకు ఐక్యంగా పోరాడటంతో 62 పార్లమెంటు సీట్లు తగ్గించగలిగామన్నారు. చంద్రబాబు నాయుడు నితీష్‌కుమార్ సహకారంతో కేంద్రంలో మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేశారు అన్నారు, ఇండియా బ్రిటిష్ వ్యాపార ఒప్పందంతో మన దేశ ఉత్పత్తి దారులకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. సుంకం లేని వస్తువులు మన దేశంలో కార్చావుగా లభిస్తుంటే మన ఉత్పత్తులను అధిక ధర చెల్లించి ఎవరో కొనుగోలు చేయరని దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను నిరసిస్తూ ప్రదర్శన చేస్తామన్న మహారాష్ట్ర హైకోర్టు హనుమంత ఇవ్వ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం అనచివేతలకు వ్యతిరేకంగా, ప్రజలు సంఘటితం అవుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన హామీలు అమలుపరచడం లో విఫలం అయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాగ్దానాలు అమలు చేయాలని అసమర్థ ప్రభుత్వం అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు పథకాలను ప్రారంభించి చేపిస్తున్నారని పూర్తయ్యే అవకాశం లేదన్నారు, అరకుర నిధులే విడుదల చేశారు, ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా నాయకులు తాతా భాస్కరరావు, రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠలావు, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి మండల కార్యదర్శి ఐదోల రామలింగేశ్వర రావు, జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాసరావు, మాదాల వెంకటేశ్వరరావు, తన్నీరు కృష్ణార్జునుల పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది

- శంకుస్థాపన కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు



**బోనకల్, జులై 30, (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో బుధవారం ఇందిరమ్మ గృహాల శంకుస్థాపన కార్యక్రమానికి మధిర నియోజకవర్గం ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావులు ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు,ఈ సందర్భంగా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.వీలైనంత త్వరగా ఇంటి అలంకరణలో నిర్మాణం చేసుకోవాలని కోరారు,ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ప్రేమ్ కుమార్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనప్రియ కుమార్,యూత్ కాంగ్రెస్ మండల నాయకులు చింతకాయల సతీష్,తూటికుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్, గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలి

- కాంట్రాక్టు కార్మికుల రెగ్యులరైజేషన్ చేయాలి



**తిరుమలాయపాలెం, జూలై 30, ప్రజాజ్యోతి:** పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, కాంట్రాక్టు కార్మికులు రెగ్యులేషన్ చేయాలని, పని గంటల పెంపును వ్యతిరేకిస్తూ బుధవారం టి యు సి ఐ ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టియుసిఐ పాలేరు ఏరియా ఉపాధ్యక్షులు మేగడి సైదులు మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మిక వర్గ పరిస్థితి దిగజారే విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని అన్నారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు వేతనాలను ధరల పెరుగుదలతో సమానంగా పెంచలేదు కార్మిక సంఘాలతో చర్చలు జరపకుండా అప్రజాస్వామ్య పాలన కొనసాగించింది, కార్మిక డిమాండ్స్ ను ఖతార్ చేయలేదు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ టైం స్కేల్ విధానాన్ని తీవ్రంగా దుయ్యపట్టి రెగ్యులరైజ్ చేస్తామన్న హామీ నెరవేర్చలేదు. టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను ఉద్యోగులను అన్యాయం చేసిందంటూ గగ్గోలు పెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కార్మికులకు అనేక హామీలను ఇచ్చింది, ప్రభుత్వ సంస్థల్లో అన్నిరంగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్స్ ఉద్యోగులను కార్పొరేషన్ కిందకు వేతనాల పెంపుదల చేస్తామని తీసుకువచ్చి వేతనాల కార్మికులకు చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికుల సమస్యల పట్ల జూలై 31న జరిగే జిల్లా కేంద్రంలో జరిగే ప్రదర్శనలో కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ధర్నాను నిర్వహించాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా( టి యు సి ఐ ) మండల నాయకులు డి వెంకన్న, ఎన్ బాబు, బిక్షం, రమేష్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి

- హెల్త్ క్యాంపులో వైద్యాధికారులు




**బోనకల్, జులై 30, (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ముష్టికుంట్ల,బ్రహ్మణపల్లి గ్రామంలో బుధవారం హెల్త్ క్యాంప్ లు నిర్వహించడం జరిగింది. ప్రతి రోజూ జరుగుతున్న ఫీవర్ సర్వే ఆధారంగా ఫీల్డ్ లో, ఓపిలో నమోదు అవుతున్న ఫీవర్ కేసుల తీవ్రతను బట్టి క్యాంపు నిర్వహిస్తున్నట్లు మండల వైద్యాధికారిణి తెలిపారు,సీజనల్ వ్యాధులు,వ్యక్తిగత పరిశుభ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.ప్రజలు తమ ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు, ఈ క్యాంపులో పల్లె దవాఖాన వైద్యాధికారిని ఏంజెల్స్,హెల్త్ సూపర్వైజర్ దానయ్య, శోభారాణి, ఏఎన్ఎమ్స్ ఫాతిమా,శివ రాణి,పద్మ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక నగరంలోని ప్రకాష్ నగర్ లో గల పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.సీసీ కెమెరాల పర్యవేక్షణ, పనితీరు పరిశీలించారు.రోడ్ల మరమ్మత్తులు,వర్షాలతో దెబ్బతిన్న సీసీ కెమెరాలను వెంటనే పునరుద్ధరించాలని సూచించారు.నేరాల నియంత్రణలో కీలకంగా పనిచేస్తున్న సీసీ కెమెరాల ఏర్పాటు పై పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

# పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం : మంత్రి పొంగులేటి



**పాలేరు ఆర్సీ జూలై30 ప్రజా జ్యోతి:** పేదల దీవెనలతోనే ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు గత ప్రభుత్వం పది సంవత్సరాల్లో ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఆ ప్రభుత్వ తప్పిదాల వల్ల కోట్లాది పేదలు ఇబ్బందులు పడ్డారని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల మందిని కొత్తగా పాత కార్డుల్లో చేర్చామని తెలిపారు. ఉగాది నుంచి సన్నబియ్యం పంపిణీ ప్రారంభించి, మూడు నెలలకు ఒకేసారి ఇచ్చామని గుర్తుచేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఉరి అనిపించగా, ఇప్పటి ప్రభుత్వం క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తోందని చెప్పారు. పది నెలల్లో 21 వేల కోట్ల రుణమాఫీ జరిపినట్లు పేర్కొన్నారు. మహిళల సంక్షేమంపై దృష్టి సారించామని, ఉచిత బస్సు ప్రయాణానికి 5 వేల కోట్లు అదనంగా ఖర్చు చేస్తూ భారంగా భావించడం లేదని మంత్రి స్పష్టం చేశారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ఇందిరమ్మ ప్రభుత్వం ముందుకు సాగుతోంది" అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయని, మూడు విడతల్లో పేద కుటుంబాలకు ఇళ్లు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. ప్రతి అర్హుడికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాది. పేదల ఇంటి పెద్ద కొడుకులా నేను మీతో ఉంటాను అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక 46వ డివిజన్ లోని ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల ఆర్థిక సహాయం మంజూరైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ఇళ్లకు వెళ్లి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశానుసారం మా డివిజన్ పరిధిలోని 16 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను అందజేయడం జరిగిందని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తింపజేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల సూచించారని, దాని ప్రకారం సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా రంజకమైన పరిపాలన కొనసాగిస్తూ పేద ప్రజల సంక్షేమానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని, అందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు.గూడు లేని ఎందరో నిరుపేదలకు ఈ పథకం ద్వారా లబ్ధిచేకూరుతుందని తెలిపారు.ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే కూడా అతి త్వరలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, ఓబీసీ నగర అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దయ్యాల నాగేశ్వరరావు, తొగరు భాస్కర్,మరాటి భీరేష్, తుపాకుల మధు,శనిగరం ఉప్పలయ్య,గోనెల రవిశంకర్,వట్టి కూటి ఉమా,ఊటుకూరి ఆంజనేయులు, సెల్వం జ్ఞానేశ్వర్,చల్లా రమేష్,కర్రీ వినోద్,తుల్మా శ్రీను ,కొత్తపల్లి రామకృష్ణ, బొల్లక్క శ్రీను, గోనెల సునీత, నీలం రాధిక, వార్డు ఆఫీసర్ ఉపేందర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రైవేటు ప్రభుత్వ కళాశాల పాఠశాల విద్యార్థులకు బస్ సౌకర్యం



**సత్తుపల్లి ఆర్ సి. జూలై30 (ప్రజాజ్యోతి):** కల్లూరు లోని ప్రభుత్వ ప్రైవేటు కళాశాల పాఠశాల విద్యార్థుల సౌకర్యం కొరకు సి పి ఐ దామాల దయాకర్ రావు ఏ ఐ టి యు సి వేము రాంబాబు లు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు ప్రజావాణిలో విన్నవించగా, స్పందించిన సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ మధిర డిపో మేనేజర్ కు తెలియ పరచగా స్పందించిన డిపో మేనేజర్ ఉదయం 9 గంటలు సమయం సాయంత్రం 4 గంటల సమయంలో ప్రభుత్వ ప్రైవేటు విద్యార్థినీ, విద్యార్థుల సౌకర్యార్థం బస్సు సౌకర్య ఏర్పాటుతో విద్యార్థులు ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు మరియు సిపిఐ ఏఐటియుసి వారికి విద్యార్థులు ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలిపారు.

## పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి రఘు



**సత్తుపల్లి ఆర్ సి. జూలై30(ప్రజా జ్యోతి):** కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో శాంతినగర్ కు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త ఖమ్మంపాటి నాగేశ్వరావు వెన్నెముకకు సర్జరీ జరిగి గృహంలో విశ్రాంతి తీసుకుంటున్న నాగేశ్వరావును పరామర్శించి ఆర్థిక సహాయం అందించి, ధైర్యం చెప్పారు, అనంతరం కల్లూరు ఏకలవ్య నగర్ కు చెందిన బాలసాని. యశ్వంత్(5) అనా రోగ్యం తో మృతి చెందడంతో బాబు చిత్రపటానికి నివాళులర్పించి తండ్రి సాయి కు ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను ప్రగాఢ సానుభూతిని తెలిపారు రామడుగు రామాచారి ఇటీవల మోకాలు కు ఆపరేషన్ జరగగా ఆయనను పరామర్శించి, సూచనలు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు లక్కినేని రఘు, మరియు మాజీ ఎంపీటీసీ మేకల కృష్ణ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రముఖుల చేత నూతన ఫార్మా రిటైల్ అవుట్ లెట్ ఎలైట్ ప్రారంభం



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఖమ్మం నగరం, మయూరి సెంటర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలైట్ ఎస్2 ఫార్మా హోల్ సేల్-రిటైల్ ఫార్మా అవుట్ లెట్ ను బుధవారం ఖమ్మం మాజీ లోక్‌సభ సభ్యులు నామ నాగేశ్వరరావు ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైద్య నిపుణులు,ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ ప్రజలకు అందుబాటు ధరలకు నాణ్యమైన మందులు అందించే సంకల్పంతో ఏర్పాటు చేసిన ఈ ఫార్మా డైరెక్టర్ రేగళ్ల కృష్ణప్రసాద్ (కెపి) ను అభినందించారు. దేశవ్యాప్తంగా ఉన్న మెడికల్ కంపెనీలతో భాగస్వామ్యంగా పనిచేస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల కొరకు మందులు అందించడమే తమ లక్ష్యమని రేగళ్ల కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఈ అవుట్ లెట్ లో డిస్కౌంట్ మెడిసిన్స్ తో పాటు, ఆరోగ్య సంబంధిత పరికరాలు కూడా అందుబాటులో ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, బిఆర్ఎస్ నాయకులు ముత్యాల వెంకటప్పారావు, కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ వైరా రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, నాయకులు మోతారపు సుధాకర్, మోరంపూడి ప్రసాద్ రావు, బత్తుల శ్రీనివాసరావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, ఎదునూరి శ్రీను,బిఆర్ఎస్ యువత భాస్కర్,నాగేశ్వరరావు,షారుక్,ఎలైట్ ఎస్2 ఫార్మా సిబ్బంది ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు టేబులు కుర్చీలు వితరణ



**కారేపల్లి, జూలై 30, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ముత్యాల గూడెం గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయ దంపతులు పాయం పాపారావు, పల్లవి లు ముత్యాల గూడెం ప్రాథమిక పాఠశాలకు ఒక టేబుల్, నాలుగు చైర్లును బుధవారం వితరణగా అందజేశారు. దీంతో పాటు తమ ఇద్దరు పిల్లలు ముత్యాల గూడెం ప్రాథమిక పాఠశాలలో చదివిస్తున్నారు. ఈ సందర్భంగా మండల విద్యా శాఖ అధికారి జయరాజు ప్రభుత్వ ఉపాధ్యాయ దంపతులను అభినందించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు అందరికీ ఆదర్శంగా ఉండాలని, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్‌ఎం శారద, ఉపాధ్యాయులు వి. శ్రీనివాసరావు, వి. జయ, పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆదరణ



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఏదులాపురం మున్సిపాలిటీ ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలవడం ఒక నిజమైన ప్రజానాయకుడి లక్షణమని మరోసారి చాటారు తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం,సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఇటీవల పలు కారణాలతో మృతిచెందిన కుటుంబాలకు తోడుగా నిలుస్తూ బుధవారం జరిగిన కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని టెంపుల్ సిటీ, వరంగల్ క్రాస్ రోడ్డు, వెంకటగిరి, గుదిమళ్ళ, తెల్దారుపల్లి, మద్దులపల్లి, ఏదులాపురం, ముత్తగూడెం, నాయుడుపేట ప్రాంతాల నుంచి బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున అందించారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రజా సమస్యలతో పాటు వ్యక్తిగత దుఃఖసమయంలోనూ ప్రజలతో నిలబడటం పొంగులేటి ప్రత్యేకత అని, ఆయన ప్రేరణతో పీఎస్ఆర్ ట్రస్ట్ ఎల్లప్పుడూ సేవా కార్యక్రమాల్లో ముందుంటుందని పేర్కొన్నారు.మృతుల కుటుంబ సభ్యులు ఈ సాయం తమకు తాత్కాలికంగా ఓదార్పునిచ్చిందని కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో ముగ్గురు నిందితులు అరెస్ట్

▪ **బంగారం, వెండి,2సెల్ ఫోన్లు, నగదు స్వాధీనం.**

**సత్తుపల్లి జూలై30 (ప్రజాజ్యోతి):** కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు ఆదేశాల మేరకు పట్టణంలోని వేంసూర్ రోడ్డులో పట్టణ సీఐ టి.శ్రీహరి తన సిబ్బందితో కలిసి మెట్ట ఆంజనేయస్వామి గుడి వద్ద వాహన తనిఖీలు, పెట్రోలింగ్ బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ క్రమంలో సత్తుపల్లి నుండి వైపు వెళుతున్న ద్విచక్ర వాహనంతోవాహన తనిఖీలను చూసి ముగ్గురు వ్యక్తులు అనుమా నస్పదంగా కనిపించారు. వారిని క్షుణ్ణంగా పరిశీలించగా కందు కూరి సోమాచారి, హనుమాన్ నగర్, మారోజు సూర్యప్రకాష్ సత్తుపల్లి, కందుకూరి రత్నగిరి సత్తుపల్లి అను వ్యక్తులను విచారించగా వారి వద్ద 21.5 గ్రాముల బంగారు ముద్ద, 200 గ్రాముల వెండి, 2 సెల్ ఫోన్ లను, నగదు రూ..9400 రూపాయలను స్వాధీనం,చేసుకొని కేసు నమోదు చేసి, అరెస్టు చేసి కోర్టుకి తరలించారు. ఏసిపి సిఐని, ఎస్ ఐ వీరేందర్ ను అభినందించారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ కు ఎంపికైన ముష్టికుంట్ల విద్యార్థినీ




**బోనకల్,జూలై 30,(ప్రజా జ్యోతి):** ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన అసోసియేషన్ అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయి ఎంపికలలో భాగంగా అండర్14 (ట్రైయాతలాన్) విభాగాలలో ఎంపికలు నిర్వహించగా మొత్తం 100 మంది అథ్లెట్లు పాల్గొనడం జరిగింది,పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ ముష్టికుంట్ల విద్యార్థిని షేక్. ఫరీద (9వ తరగతి) అండర్ 14 ట్రైయాతలాన్ విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడం జరిగింది, ఫరీద ఆగస్టు 3 వ తేదీన (ఆదివారం) వరంగల్ లో జరిగే స్టేట్ అథ్లెటిక్ మీట్ పాల్గొననున్నది,రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ ఎంపికైన ఫరీదాకు పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ ముష్టికుంట్ల హెచ్ఎం కే భాగ్యలక్ష్మి, ఎండి నవీద్ పాషా (ఎస్ ఏ ఫిజికల్ డైరెక్టర్), షేక్ చాంద్ బి (ఏఏపీసి చైర్మన్ )అధ్యాపక బృందం,గ్రామ పెద్దలు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ప్రభుత్వ హాస్టల్ లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో



**బోనకల్,జులై 30, (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని జానకిపురం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఎంపీడీవో రూరావత్ రమాదేవి బుధవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేయడం జ రిగింది. హాస్టల్ వ స తుల ను, వ ంట గదులను తనిఖీ చేయడం జరిగింది. పరిసరాల పరిశుభ్రం,వైద్య సదుపా యాలు,ఆహార విషయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు, వసతి గృహంలో విద్యార్థుల హాజరు పట్టిక,బోజన మెనూను,ఆహార పదార్థాలను పరిశీలించడం జరిగింది.వసతి గృహానికి సంబంధించిన విషయాలను హాస్టల్ వార్డెన్ ను అడిగి తెలుసుకున్నారు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## పామర్తి కుటుంబాన్ని పరామర్శించిన... ఏఎంసి దోమా



**సత్తుపల్లి జూలై 30 (ప్రజా జ్యోతి):** వేంసూర్ మండల పరిధి లోని లచ్చన్న గూడెం గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పామర్తి లక్ష్మి కుమారుడు దినేష్ ఇటీవల గోదావరిలో ప్రమాదవశాత్తు మృతిచెందినాడు. బుధవారం ఆయన దిశదినకర్మ కావడంతో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు వారి స్వగృహానికి వెళ్లి,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యంగా ఉండాలని సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వెల్ది జగన్మోహన్రావు, వ్యవసాయ మార్కెట్ సిబ్బంది ఉన్నారు.

# పేదల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

▪ **ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన నందిని విక్రమార్క**



**బోనకల్,జూలై30,(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని రావినూతల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు కొత్తపల్లి అబ్రహం దంపతుల ఇంటికి బుధవారం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు,పేదల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని,ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి దశ లవారీగా ఇందిరమ్మ ఇల్లు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అందిస్తారని తెలిపారు,మొదటి దశలో ఇంటిని నిర్మించే లబ్ధిదారులు త్వరగా నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు,పేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుం దన్నారు, ఈ శంకుస్థాపన కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు,మాజీ జెడ్పిటిసి సుధీర్ బాబు,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనేనీ నారాయణ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాళ్లూరి రవి,మధిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టికొండ రామకృష్ణ,జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు బద్రు నాయక్,సీనియర్ నాయకులు చేబ్రోలు మల్లికార్జున్,షేక్ జానీ,జానీ పాషా,బంధం సైదులు పాల్గొన్నారు.

## రిజర్వ్ ఇన్స్ పెక్టర్ కార్యాలయాలను ప్రారంభించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో అధునీకరించిన సిటీ ఆర్మడ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ (ఆడ్మిన్ మరియు యంటివో) కార్యాలయాలను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.రిజర్వ్ ఇన్స్పెక్టర్ కార్యాలయం విధులు సజావుగా,సౌకర్యవంతంగా నిర్వహించేలా ఫర్నిచర్ , తదితర ఏర్పాట్లు చేయించారు.కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కుమారస్వామి,ఏ ఆర్ ఏసిపిలు సుశీల్ సింగ్,నర్సయ్య,రిజర్వ్ ఇన్స్పెక్టర్ కామరాజు,శ్రీశైలం,సురేష్,నాగులమీరా, పాల్గొన్నారు.

## నగరంలో జిల్లా పశు వైద్యశాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** బుధవారం ఖమ్మం నగరంలో పశు వైద్యశాలలో వివిధ జంతువులకు వచ్చే రోగాలను వాటికి ఇచ్చే వైద్యం తీరును ఎలా జరుగుతున్నది. కమిషనర్ అభిషేక్ అగస్త్య స్వయంగా వెళ్లి పరిశీలించారు. ట్రీట్మెంట్ తీరును,అందుబాటులో ఉన్న ఫెసిలిటీస్ ని అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ను స్వయంగా పరిశీలించి డాక్టర్లు ఆసుపత్రికి సకాలంలో వచ్చి పశువులకు వచ్చే వ్యాధులు పట్ల అజాగ్రత్త చూపకుండా జాగ్రత్తగా ఉండాలని ఆసుపత్రిలో పశువుల మందులు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని తగు సూచనలు చేశారు. వైద్యశాలలో జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. కమిషనర్ తో పాటు సంబంధిత డాక్టర్లు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ రోగాలపై అవగాహన




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగర పాలక సంస్థ ( కేఎంసి ) పరిధిలోని 57, 16 డివిజన్లలో సీజనల్ వ్యాధుల నివారణకు గాను 100 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లతో పాటు అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఎఎంసీ, టౌన్ మిషన్ కోఆర్డినేటర్ (టీఎంసీ ) (CO'S), రిసోర్స్ పర్సన్స్ (RP's), ఆరోగ్య సాంకేతిక సలహా బృందం మరియు హెల్త్ సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రజలకు సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు, పరిశుభ్రత పాటించే విధానాలు, ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటి నిల్వలు కట్టడి చేయడం వంటి అంశాలపై వివరించడమైంది.మలేరియా,డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులపై నివారణ చర్యలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు.

## టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి నూతి సత్యనారాయణ గౌడ్ శుభాకాంక్షలు తెలిపిన గ్రామ కాంగ్రెస్ నాయకులు



**బోనకల్,జూలై 30,(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల సమర శంఖారావంలో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ గౌడ్ ని బుధవరం పెద్దబీరవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పిట్టల నాగేశ్వరరావు,ఉసికల రమేష్, మాజీ సర్పంచ్ చిలక వెంకటేశ్వర్లు మర్యాద పూర్వకంగా కలిశారు,ఈ సందర్భంగా టిపిసిసి రాష్ట్ర కార్యదర్శిగా ఎఐసిసి పదవి బాధ్యతలు అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సత్యనారాయణ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఆయన భవిష్యత్ లో మరిన్ని పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

▪ **అనుమానాస్పద మృతి గా కేసు నమోదు.**




**సత్తుపల్లి జూలై30(ప్రజాజ్యోతి):** గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి శివారులో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ ఐ ప్రదీప్ తెలిపిన వివరాల ప్రకారం కాకర్లపల్లి, రుద్రాక్ష పల్లి గ్రామ శివారు లో రోడ్డు ప్రక్కన వాగులో గుర్తుతెలియని మృతదేహాన్ని వాహనదారులు, స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ ఐ పోలీసులు సిబ్బంది తో కలిసి మృతదేహాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు, అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసి, మృతుడు స్థానికుడా,లేక ఇతర ప్రాంతాలకు చెందిన నాడా, హత్య, ఆత్మహత్య, అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు, ఇప్పటివరకు మృతుడి ఆచూకీ లభించకపోవడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# స్నేహానికి మారుపేరు గుండ్ల రాకేష్..

- ఉద్యోగం సాధించాలనే తపనతో క్రీడల్లో రాణింపు..
- విధి వక్రీకరించి ఆకస్మిక తనువు చాలింపు..
- నేడు తల్లాడలో దశదినకర్మ..

**తల్లాడ, జులై 30 (ప్రజా జ్యోతి న్యూస్):** స్నేహానికి నిలువెత్తు నిదర్శనం గుండ్ల రాకేష్. ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పిలుస్తూ వారితో స్నేహంగా ఉంటూ నిత్యం స్నేహానికి మారుపేరుగా ఉండేవాడు. ఆటల్లో అందర్నీ కలుపుకొనిపోతూ క్రీడల్లో ముందుండేవాడు. షటిల్, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడా పోటీల్లో విరివిగా పాల్గొనేవాడు. ఒకవైపు ప్రైవేటుగా ఉద్యోగం చేస్తూనే ఖాళీ సమయం దొరికినప్పుడల్లా ఆటల్లో పాల్గొనేవాడు. చిన్ననాటి నుండే ఎస్సై కావాలనే కోరికతో ఆటల్లో రాణిస్తూ.. కుటుంబ సభ్యులను మెప్పిస్తూ.. ఆర్థికంగా స్థిరపడుతూనే లక్ష్యం సాధించాలనే పట్టుదలతో జీవితాన్ని నెట్టుకొస్తున్న యవ్వన దశలో ఒక్కసారిగా గుండెపోటు అతని పాలిట శాపమైంది. దీంతో ఆటాడుకుంటునే నమ్మశక్యం కాని విధంగా తుదిశ్వాస విడిచారు.



### రాకేష్ కుటుంబ నేపథ్యం..

రాకేష్ చిన్ననాటి నుండి చదువుతోపాటు క్రీడల్లో రాణించేవాడు. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు బాలభారతి, ఇంటర్మీడియట్ వైరా సూర్య కళాశాల, డిగ్రీ రెడ్డిగూడెం క్రీస్తు జ్యోతి కళాశాలలో విద్యానభ్యసించాడు. క్రీడల్లో మక్కువ కనబరిచే రాకేష్ఎస్సై ఉద్యోగం సాధించాలనేతపన ఎంతగానో ఉండేది. ఈ నేపథ్యంలో ఎస్సైగా ప్రిపేర్ అవుతూనే హైదరాబాదులో ప్రైవేట్ కంపెనీలో సూపర్డెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు.

### తండ్రి గెలుపులో కీలక పాత్ర..

తండ్రి గుండ్ల వెంకటేశ్వర్లు గెలుపులో రాకేష్ కీలకపాత్ర పోషించారు. తనకు ఎక్కువ మంది స్నేహితులు ఉండటంతో ఆయన గెలుపు కూడా సునాయాసంగా గెలిచారు. వార్డు మెంబర్ గా గెలిచి ఉప సర్పంచ్ గా ఐదేళ్లపాటు బాధ్యతలు స్వీకరించారు.

### నా కుమారుడుని చూడకుండా ఉండలేను..

(మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు): చిన్ననాటినుండి కూడా నా కుమారున్ని చూడకుండా నేను ఉండలేకపోయాను. పదో తరగతి ఇక్కడే చదివించానని, ఇంటర్ లో ఖమ్మంలో ఓ కళాశాలలో చేర్పిస్తే.. అతన్నీ చూడకుండా ఉండలేకపోవడంతో మరలా ఇక్కడికి తీసుకొచ్చానని తెలిపారు. నా ఇద్దరు కుమారులు, నేను మంచి స్నేహితుళ్ళ ఉండేవాళ్ళమని పేర్కొన్నారు. నా కొడుకు మరణవార్త విని తట్టుకోలేకపోయాను అన్నారు.

### నేడు దశదినకర్మ..

తల్లాడ లోని మా స్వగృహంలో గురువారం దశదినకర్మ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బంధువులు స్నేహితులు ఆత్మీయులందరూ హాజరు కావాలని ఆయన కోరారు. నా కుమారుడికి కడసారి నివాళులు అర్పించేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## మురళీకృష్ణ హాస్పిటల్ లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ..






**తల్లాడ(వైరా), జులై 30 (ప్రజా జ్యోతి న్యూస్):** వైరాలోని మురళీకృష్ణ హాస్పిటల్ నందు లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ పీఎంజేఎఫ్ ఐఎఫ్ ఐడి లయన్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కోఆర్డినేటర్ ఘట్టమనేని బాబురావు పుట్టినరోజు సందర్భంగా 25 మంది పేషెంట్లకు బుధవారం పండ్లు బ్రెడ్స్ అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ వివరిస్తూ జిల్లా గవర్నర్ మదన్మోహన్ రేపాల పిలుపుమేరకు వైరా క్లబ్బు అధ్యక్షులు వై బుచ్చి రామారావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు ఈ కార్యక్రమం నిర్వహించారని తెలిపారు అదే విధంగా జిల్లాలో ఉన్న మాజీ గవర్నర్లందరికీ పుట్టిన రోజు వేడుకలను 320 ఈ పిలుపుమేరకు ఆయా క్లబ్బుల అధ్యక్షులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ కంటి హాస్పటల్ నిర్వాహకులు ఉంద్రు శ్యాంబాబు క్లబ్బు కోశాధికారి గద్దె నీరజ ఘాట్ సభ్యులు కొల్లా రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు గజ్జల కృష్ణమూర్తి కట్ల సురేష్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఫారెస్ట్ భూమికి హద్దులు వేసిన అధికారులు



**కారేపల్లి, జూలై 30 ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని మాణిక్యరం ఎర్రబోడు గ్రామపంచాయతీల పరిధిలోని ఊటవాగు సరిహద్దులో గల ఫారెస్ట్ భూములకు మంగళవారం, బుధవారం ఫారెస్ట్ అధికారులు, పోలీసు అధికారులు సంయుక్తంగా హద్దులు నిర్ణయించి ట్రెంచ్ వేసి ఫారెస్ట్ భూమిలో మొక్కలు నాటారు. గత వారం రోజులుగా పోడు సాగు దారులకి, ఫారెస్ట్ అధికారుల మధ్య జరుగుతున్న ఘర్షణ నేటితో ముగిసిందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

## చిన్నారులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేసిన యువభారతశక్తి ఫౌండర్...క్రాంతి.





**సత్తుపల్లి జూలై30(ప్రజా జ్యోతి):** చదువు జీవితాల్లో వెలుగు నింపుతుందని ఆశయంతోటి,యువభారత శక్తి ఫౌండేషన్ అధినేత క్రాంతి,మండల పరిధిలోని చంద్రాయపాలెం,తోగూడెం, చిన్న పాకల గూడెం గ్రామాల్లోని చిన్నారులకు ఉచితంగా బ్యాగులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు సరైన బ్యాగులు లేకపోవడం వలన,వర్షాకాలంలో పుస్తకాలు తడిసి,నిరుపేద విద్యార్థులు చాలా ఇబ్బందులు పడటం అనే విషయాన్ని గమనించారు. దాతల సహాయ, సహకారాలతో ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు ఈ బ్యాగులను పంపిణీ చేశారు. చదువుతోనే విద్యార్థులు జీవితాల్లో స్థిరపడవచ్చు అని, చదివే అన్ని విధాల ఆధారమని, అలాంటివారికి అండగా యువ భారత శక్తి ఉంటుందని అన్నారు. ఇప్పటి వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో వేలకు పైగా బ్యాగులు పంపిణీ చేసినారని,ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,చిన్నారులు, యువ భారత శక్తి సభ్యులు ఉన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి పలువురు మంత్రులను కలిసిన ఎమ్మెల్యే రాగమయి.



**సత్తుపల్లి జూలై31(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి నియోజకవర్గ అభివృద్ధి కొరకు శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ బుధవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో పలువురు మంత్రులను కలిశారు. తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి,బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా, రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మైనారిటీ వెల్ఫేర్ డిసిబల్ పర్సన్, సీనియర్ సిటిజెన్,ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రివర్యులు ఆదులూరి లక్ష్మణ్ కుమార్, మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఎలవర్తి అనిల్ కుమార్, అదేవిధంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెనుబల్లి మండలం, కల్లూరు మండలాల్లో నూతనంగా బీసీ మహిళల హాస్టల్ ఏర్పాటు చేయాలని, కల్లూరులో బిసి కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని, పెనుబల్లి, కల్లూరు బస్టాండ్ లో టాయిలెట్స్, ఆర్టీసీ బస్టాండ్ ఆధునీకరణ పై మంత్రులతో చర్చించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని కాంగ్రెస్ కార్యక్రమాలు, అభివృద్ధికి నిధులు సహకరించి, నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు నడిపించడానికి సహాయ సహకారాల అందించాలని వారికి విన్నవించారు. వీటన్నిటికీ మంత్రులు సానుకూలంగా స్పందించి, అభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చారు.

## ఆగస్టు 2న జాబ్ మేళా నిర్వహణ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు

- హెచ్ సి ఎల్ టెక్ లో ఉద్యోగాలకై జాబ్ మేళా నిర్వహణ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక హెచ్ సి ఎల్ టెక్ ఆధ్వర్యంలో 2023-24, 2024-25 విద్యా సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులకు సాఫ్ట్వేర్ రంగంలో ఐటీ, డిపిఓ ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం కోసం ఆగస్టు 2న స్థానిక నయా బజార్ జూనియర్ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి కె. రవిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిసి, ఎంఇసి, బైపిసి, సిఇసి, హెచ్ఇసి, ఒకేషనల్ గ్రూప్ విద్యార్థులు, 75 శాతం మార్కులు సాధించిన వారు అర్హులని, ఆసక్తి ఉన్నవారు ఆగస్టు 2న నయాబజార్ జూనియర్ కళాశాలలో ఉ. 9.00 గంటలకు ఎస్ఎస్సి పాస్ మెమో,ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్,ఆన్లైన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్ నకలు, ఒక పాస్ పోర్ట్ సైజ్ ఫోటో,ఆండ్రాయిడ్ మొబైల్ లతో హాజరుకావాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి అన్నారు.ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని,పూర్తి వివరాల కోసం హెచ్ సి ఎల్ ప్రతినిధి ఫోన్ నెంబర్లు 8341405102,7981834205 లను సంప్రదించాలని ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.